# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 02 జులై, 2024 | పేజీలు : 04


## మంత్రి సీతక్కకు ప్రజాపక్షం డైరీ అందజేత



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసూరి అనసూయ (సీతక్క)కు ప్రజాపక్షం డైరీని జిల్లా స్టాఫర్ కర్క రమేష్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజాపక్షం దినపత్రిక ప్రజల పక్షాన ఉండి వార్తలు రాస్తూ, ప్రజల మేలును కోరి, ప్రజల సమస్యలను పరిష్కారం దిశగా అడుగులు వేస్తుందన్నారు. ప్రజా గొంతుకై అడుగులు వేస్తున్న ఈ పత్రిక అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. నిత్యం చదువుతానని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి, సిటీ రిపోర్టర్ ఉమామహేశ్వర్‌రావు పాల్గొన్నారు.

### టివియువి అకాడమీ
## ఎక్సలెన్స్ అవార్డులు అందించడం అభినందనీయం



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** టివియువి అకాడమీ ఎక్సలెన్స్ అవార్డులు అందించడం అభినందనీయమని తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సోమవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో నగరంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో టివియువి అకాడమీ ఎక్సలెన్స్ అవార్డులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్‌సింగ అన్నారు. ఈ సందర్భంగా ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులు సన్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం విచ్చేసి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా కళాశాలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు 4 సంవత్సరాలుగా టివియువి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించటం అభినందనీయమన్నారు. ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. జిల్లా నుంచి రాష్ట్రంలో నెం. 1 ర్యాంకు సాధించిన అంకిత విద్యార్థిని అభినందించారు. భవిష్యత్తులో చదువును మధ్యలో ఆపోద్దని జీవిత ప్రయాణంలో ఇంటర్ విద్య మొదటి అడుగు అని, ప్రతి సంవత్సరం ఉన్నత చదువుల్లో ఇలాంటి అవార్డులను తీసుకోవలన్నారు. నిరుద్యోగ సమస్యలు కోసం విద్యార్థులు ఉద్యమాలు చేయాలి తప్ప ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయేలా ఉద్యమాలు చేయవద్దని నిరుద్యోగ సమస్యలు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మోతిలాల్ దీక్ష విరమణ చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామన్నారు. కార్యక్రమంలో ఆశ నారాయణ, లక్ష్మణ్ యాదవ్, లాల్‌సింగ్, నవీన్, అజయ్, సన్నీ, సుభాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజాసమస్యలపై అధికారులు
## సత్వరమే స్పందించి పరిష్కరించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్
### ప్రజావాణి లో 196 దరఖాస్తుల రాక

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**
ప్రజల సమస్యల పై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు 95, ఆయా శాఖలకు అన్ని కలిపి మొత్తం 196 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, డిప్యూటీ కలెక్టర్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో 15వ వార్షికోత్సవ వేడుకలు, కనుల పండుగగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుండి ఆలయంలో వేద పండితులు ఉప్పర మల్యాల లక్ష్మణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం నిర్వహించారు. సాయిబాబాకు పల పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేపట్టారు పెద్ద సంఖ్యలో ఆలయానికి భక్తులు చేరుకొని సాయిబాబా ప్రత్యేక భజనలు నిర్వహించారు. సాయిబాబాను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ అర్చక బృందం ప్రత్యేక ఆశీర్వచనం అందించి సన్మానించారు. మంచిర్యాల సివిల్ సప్లై డిప్యూటీ కలెక్టర్ ఉమా రాణి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ పూజారులు ఆశీర్వచనం అందించగా స్థానిక రైస్ మిల్లర్ యజమాన్యం డిప్యూటీ కలెక్టర్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం సాయిబాబా రథోత్సవం మహిళ భక్తుల కోలాటాల తో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగునూరి అశోక్ కుమార్, ఎడవల్లి రాంరెడ్డి, పల్ల మురళీధర్ మాధురి, మాధురి ప్రసాద్, చకిలం మారుతి, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, జూలూరి అశోక్, సంజీవ్, వైకుంఠం, పల్ల కిషన్, బుర్ర శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, పెగడ చందు, తుమ్మ రాజ్ కుమార్, శెట్టి శ్రీనివాస్, బొమ్మిదేని రాజేష్, వెంగళ గిరి, లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు పలువురు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** జూలై 1 నుండి 31072024 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ లో పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బందితో జిల్లాలో రెండు టీమ్ లు ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాడం జరుగుతుందని ఎస్పి సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పని చేసి ముస్కాన్X కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 018సంవత్సరాల లోపు తప్పిపోయిన, వివిధ రకాల బాల కార్మికులు వారు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ మరియు వదిలివేయబడిన పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని,జిల్లాలో చిన్నపిల్లలతో పని చేపించే వారిపై నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని,ఆదిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపడుతున్నామని ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీస్ లకు సమాచారం అందించాలని ,ఈ ట్రోల్ ఫ్రీ నంబర్స్ 24/7 అందుబాటులో ఉంటాయని తెలిపారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు.



# నూటికి నూరు శాతం హామీల అమలు..

ప్రజాపక్షం/ధర్మపురి : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలతో పాటు ప్రజలకు మేలు చేసే సంక్షేమ కార్యక్రమాలను నూటికి నూరు శాతం అమలు చేస్తుందని, ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 19 మంది లబ్దిదారులకు రూ.లు 19,02,204 రూ.ల విలువైన చెక్కులను అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పరిధి పెంపు తదితర పథకాలు అమలు చేశామని, త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణం చేసి అందిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్దిపొందే దరఖాస్తు దారులు ఆరు నెలలలోపు ఆసుపత్రి బిల్లులతో అప్పీలు చేసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్,



జక్కు రవీందర్, కుంట సుధాకర్, సింహరాజు ప్రసాద్, జె. సుముఖ్, రాందేని మొగిలి, చీపిరిశెట్టి రాజేష్, సీపతి సత్యం, డిప్యూటీ తహశీల్దార్ సుమన్, ఆర్ఐలు వెంకటేష్, రాజేంద్ర ప్రసాద్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మమ విగ్రహం ఆవిష్కరణ



ప్రజాపక్షం/బోథ్ : తెలంగాణ వీరనారీ చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ సోమవారం బోథ్ మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగాహాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తి నిచ్చిన వీరనారీ చాకలి ఐలమ్మ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రత్యేక చొరవతో చాకలి ఐలమమ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా పుస్తకాలలో చేర్పించారని అన్నారు. తెలంగాణ గా తల్లిగా గుర్తించి 2021 సెప్టెంబర్ 26 నుంచి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 130 ఫిర్యాదులు



ప్రజాపక్షం/నిజామాబాద్: జిల్లా ఐడీఓసీలో ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమీషనర్ మకరంద్, డీఆర్‌డీఓ సాయాగౌడ్, డీపీఓ తరుణ్ చక్రవర్తిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లోని స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రీఎంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి అన్నారు. సోమవారం ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితిగా ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అంకిత్‌కు వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడారు. రాష్ట్రంలో పెండింగ్‌లోని 7 వేల కోట్ల రూపాయలపై చిలుకు స్కాలర్‌షిప్స్, ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవటంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థులు చదివిన కళాశాలలో తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వటం లేదని దీని ద్వారా ఉన్నత చదువులకు ఉద్యోగాల కోసం సన్నద్ధ



మవుతున్న వారికి ఇబ్బందికరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లోని స్కాలర్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు శివాజీ, నవీన్, వంశీ పాల్గొన్నారు.

## గజేందర్ చొరవ తోనే మర్లపెల్లికి బస్సు



ప్రజాపక్షం/బోథ్ : బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడె గజేందర్ చొరవ తోనే మారుమూల పల్లెలకు బస్సు సౌకర్యం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపాయి. రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ను కలిసి ఆర్టీసీ రీజినల్ మేనేజర్, నిర్మల్ డిపో మేనేజర్ తో మాట్లాడించి నిగిని,మర్లపల్లి పరిసర ప్రాంత ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించారని తెలిపారు. మర్లపెల్లికి బస్సు తోరణాలు కట్టి కొబ్బరి కాయ కొట్టి బస్సును ప్రారంభించారని తెలిపారు.

## పంబ లకిడి జంబ అనే కామెడ సిరీస్‌ను రిలీజ్

ప్రజాపక్షం/నిజామాబాద్అర్బన్:1న సోమవారం ఉదయం 00 గంటలకు నిజామాబాద్ చివరిలోని ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'మన సినిమా టాకీస్' అనే యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించామని ప్రముఖ రచయిత దర్శకుడు కళా శ్రీనివాస్ అన్నారు. సినిమాల కోసమే ప్రత్యేకంగా ఈ ఛానల్ ప్రారంభించామని మొదటి సినిమా 'పంబ లకిడి జంబ' అనే కామెడీ సిరీస్‌ను రిలీజ్ చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళా శ్రీనివాస్ మాట్లాడుతూ గత ౨౦ సంవత్సరాలుగా కళా సంస్థ ద్వారా అనేక పాటలు రిలీజ్ చేయటం జరిగిందని, ఎన్నో కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించామని వందలాది మంది కళాకారులకు అవకాశం కల్పించామని, ఇప్పుడు ఈ 'మన సినిమా టాకీస్'




ద్వారా టాలెంట్ ఉన్న నటీనటులకు అవకాశం కల్పిస్తామని, సామాజిక అంశాలతో కూడిన చిత్రాలు నిర్మిస్తామన్నారు. ఈ ఛానల్‌ను అందరం ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చిత్ర నటులు బూరుగుపల్లి శ్రీనివాస్, తెలంగాణ సాయిలు, నర్సింలు, గణేష్, వేణు, దేవేందర్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షున్ని సన్మానించిన సజ్జద్

ప్రజాపక్షం/జమ్మికుంట: ఇటీవల నూతనంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహమ్మద్ సజ్జద్‌ను నియమించినందుకు గాను సోమవారం ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. నిస్వార్థంగా పార్టీ కోసం గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న తనను గుర్తించి యువజన కాంగ్రెస్ బాధ్యతలు అప్పజెప్పినందుకు గాను ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. తన వెంటన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఉన్నారు.

## మీనాక్షి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం

ప్రజాపక్షం/చొప్పదండి: మీనాక్షి సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య సేవలు ప్రశంసనీయమని తెలుగు బాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంబోధి శేఖర్ అన్నారు. ఈ మేరకు వైద్యుల దినోత్సవం సంధర్బంగా తెలుగు బాషా పండిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మీనాక్షి ఆసుపత్రిలో వైద్యసేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యులు రవి కుమార్, పవన్ కుమార్, సుధీర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా శేఖర్ మాట్లాడుతూ ప్రాణం అన్నింటి కన్నా చాలా విలువైనదని, ప్రాణానికి డబ్బులతో వెలకట్టలేమన్నారు. అలాంటి ప్రాణాలను నిలబెడుతున్న వైద్యులు మనకు కనిపించే దేవుళ్లని కొనియాడారు. కార్పోరేటుకు ధీటుగా వైద్య సేవలందిస్తున్న మీనాక్షి వైద్యుల సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సదానందం, ఆస్పత్రి పర్యవేక్షకులు ఎల్ల కిషోర్, వినోద్, రమేష్ తదితరులున్నారు.

## పేలుళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లిలో ఇంటి సమీపంలో పేలుడు పదార్థాలను వినియోగించి జరిపిన పేలుళ్లపై విచారణ జరిపిన అధికారులు శ్వేతపత్రం విడుదల చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో మరోసారి మూడపల్లి రమాదేవి కుమారుడు ఎం.శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతి పత్రం సమర్పించారు. సెప్టెంబర్ 2002లో జరిగిన ఈ పేలుళ్ల విషయంలో కారకులైన మాజీ కార్పోరేటర అధికారులు విచారణ చేసినప్పటికీ నివేదికలు బహిర్గతం చేయకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. పేలుళ్ల సంధర్భంగా ఆనాటి సిసి



పుటేజీలతో పాటు తదనంతరం జరిగిన పరిణామాలలో తమ కుటుంబ సభ్యులపై వేదింపులు, బెదిరింపులు, అరాచకాలు, అక్రమ నిర్మాణాలు, ఇంటిపై చెరిపివేసిన హద్దులు తదితర అంశాలన్నింటినీ సాక్ష్యాలతో సహా మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులు గతంలో అన్ని కోణాల్లో విచారణ చేయడం జరిగిందన్నారు. సరైన ఆధారాలు సేకరించినప్పటికీ తాము కోరిన శ్వేత పత్రం విడుదల చేయడం లేదన్నారు. స్పందించిన కలెక్టర్ వెంటనే అన్ని శాఖలకు పరిశీలించిన పూర్తి అంశాలతో వెంటనే శ్వేత పత్రం విడుదల చేసి ఇవ్వాలని ఆదేశించినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## అల్పహారం రాగిజావా, కోడిగుడ్డు పెట్టలేం

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : అల్పాహారం, రాగిజావా, కోడిగుడ్డు పెట్టలేమని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. సోమవారం ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈఓ



దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద బలహీన వర్గాల పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని స్కూల్ ప్రారంభమై నెల గడుస్తున్న నేటికి మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన ఐదు నెలల బకాయి బిల్లులు, వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడమే కాకుండా మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా అదనంగా రాగి జావా, కోడిగుడ్డు అల్పహారం అందించాలని కార్మికులపై ఒత్తిడి తీసుకరావటం సరైన పద్ధతి కాదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీలో భాగంగా 10 వేల రూపాయల వేతనాన్ని చెల్లించాలని, ఇన్సూరెన్స్ యూనిఫారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.చక్రపాణి, అధ్యక్షురాలు సాయమ్మ నాయకులు పల్లికొండ నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ యూత్ విభాగంజిల్లా అధ్యక్షుడిగా రెడ్డి సురేష్

ప్రజాపక్షం/శంకరపట్నం: కరీంనగర్‌లో ఆదివారం రాత్రి జరిగిన ముదిరాజ్ మహాసభ కార్యవర్గ సమావేశంలో శంకరపట్నం మండల పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి సురేష్‌ను ముదిరాజ్ మహాసభ యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ,తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేష్ చేతుల మీదుగా రెడ్డి సురేష్‌కు నియామకపు పత్రం అందజేశారు.ఈ సమావేశంలో కొలకాని నర్సయ్య, పండుగ నాగరాజు, జిల్లా అధ్యయన వేదిక అధ్యక్షుడు బండారి భూమేష్, వివిధ అధ్యక్షులు, నాయకులు తదితరులున్నారు.

## ప్రతి రైతు అభిప్రాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తా

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : రైతు భరోసా పథకంపై రైతులు తెలిపిన ప్రతి అభిప్రాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామని జిల్లా వ్యవసాయ అధికారి ఆది శ్రీనివాస్ తెలిపారు.రైతు భరోసా పై రైతు అభిప్రా య సేకరణ కార్యక్ర మాన్ని చిన్న కాల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సోమవారం సుల్తానాబాద్ మండలంలోని ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం కార్యాలయం ఆవరణలో చైర్మన్ దేవర్నేని మోహన్ రావు అధ్యక్షతన రైతు భరోసా పై రైతు అభిప్రాయ సేకరణ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. , ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఆది శ్రీనివాస్, కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రర్ అశోక్ కుమార్ పలువురు రైతులఅభిప్రాయాలను సేకరించారు. చిన్న కాల్వల పరిధిలోని పలువురు రైతులు రైతు బంధు పై తమ అభిప్రాయాలను వెళ్లి బుచ్చారు.5 ఎకరాల భూమి కలిగిన రైతుకు రైతుబంధు ఇవ్వాలని,పరిశ్రమలు స్థాపించిన భూములకు రైతుబంధు ఇవ్వకూడదని, ఉద్యోగులకు , గుట్టలు, మానేరు వాగు, చెరువులు, కుంటలు లోగల బీడు భూములకు రైతుబంధు ఇవ్వకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు రాకేష్,సంఘం డైరెక్టర్లు, కార్యనిర్వాహణ అధికారి రమేష్ లతోపాటు అగ్రికల్చర్ సహాయ అధికారి ,ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకు మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** కాంగ్రెస్ నుంచి ఆలేరు నియోజకవర్గం నుంచి గెలిచిన తెలంగాణలో తొలి కురుమ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కరీంనగర్ జిల్లా కురుమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు కర్రె పావని డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్‌లోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కురుమ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నటువంటి పరిస్థితుల్లో స్వయంకృషితో



బీర్ల ఐలయ్య ఎదిగారన్నారు. కురుమ కులస్తులు ఆది నుంచి రాజకీయ ప్రాధాన్యత లేక విద్య, ఉద్యోగ అవకాశాలు లేక వెనుకబడి ఉన్నారన్నారు. రాజకీయ పార్టీలు ఇతర కులాలతో పోలిస్తే కురుమలను నిర్లక్ష్యం చేశారన్నారు. తమకు రావాల్సిన సమాన హక్కుల విషయంలో ప్రశ్నించే గొంతులు లేక యావత్తు కురుమ సమాజానికి అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మంది కురుమ కులస్తుల ప్రతినిధిగా ఉన్న బీర్ల ఐలయ్యకు ముఖ్యమంత్రి వారి మంత్రి వర్గంలో అవకాశం కల్పించినట్లయితే యావత్తు కురుమ కులస్తుల అభిమానాన్ని అందిపుచ్చుకోగలుగుతారన్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలు పెద్ది అనిత, సభ్యులు పుల్ల రమ్య, సంద అంజలి, మేకల దేవిక, కర్రె సంధ్య తదితరులున్నారు.

## లయన్స్ ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్స్‌డే వేడుకలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** డాక్టర్ల దినోత్సవం సందర్భంగా కొత్తపల్లి మండంలోని రేకుర్తి లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యశాలలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలో పలువిభాగాలను సందర్శించి పరిశుభ్రతపై నిర్వాహకులను అభినందించారు. ఆసుపత్రి చైర్మన్ కొండా వేణుమూర్తి మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఉచిత, పేమెంట్ సర్జరీస్‌కు సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిదుర సురేష్, కార్యదర్శి ప్రకాష్ హోల్లా, ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మురళీధర్‌రావు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, క్లబ్ అధ్యక్షుడు శరత్ కుమార్, శివకాంత్ పాల్గొన్నారు.

## రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ



**ప్రజాపక్షం/జమ్మికుంట:** రైతు భరోసాపై ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఆబాది జమ్మికుంట రైతు వేదికలో సింగిల్ విండో చైర్మన పొనగంటి సంపత్ ఆద్వర్యంలో రైతులతో సమావేశమయ్యారు. రైతు భరోసా ఉద్దేశ్యం, రైతుల ఆలోచన విధి విధానాలపై చర్చించి రైతుల అభిప్రాయాలు సేకరించారు. ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు , సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్‌లు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు మనోజ్ కుమార్, శ్రీనివాస్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, దయ్యాల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.


### నిజాంసాగర్‌లో



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఆధ్వర్యంలో రైతువేదిక భవనంలో రైతు భరోసా పథకంపై డిప్యూటి రిజిస్టర్ వెంకట్ రెడ్డి రైతులతో అభిప్రాయ సేకరణ సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వ్యవసాయశాఖ అధికారి అమర్ ప్రసాద్, ఎల్లారెడ్డి అసిస్టెంట్ రిజిస్టార్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## పార్టీ మారని నాయకునికి చిరు సన్మానం..

**ప్రజాపక్షం/మెట్ పల్లి :** కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాలుగా డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్ పార్టీకి అందిస్తున్న సేవలను వెలకట్టలేవని టిపిసిసి రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణా రావు అన్నారు. పట్టణంలోని సోమవారం సాయి శ్రీనివాస హస్పిటల్ లో రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణా రావు, డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్ కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు వృత్తి రీత్యా డాక్టర్ గా కాంగ్రెస్ పార్టీ కండావా మర్చకుండా నీతి నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణ నాయకుడిగా సామజిక సేవలో 170 ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. 2004 లో ఇందిరా గాంధీ సద్భావన అవార్డు గ్లోబల్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రహిత న్యూఢిల్లీ వారు అందజేశారు.



ఇలాంటి నాయకుడిని రాజ్యసభ మెంబర్ ఇవ్వాలని ఏఐసీసీ కి ట్విట్టర్ ద్వారా పలువురు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, అబ్దుల్ హఫీస్ కోతం రాజం, మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, తమ్మనపల్లి రాంప్రసాద్, కంబ సురేష్, పోట్ట ప్రేమ్, అవుట్ల లక్ష్మ ణ్, పాల్గోన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం రోజున ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్‌హెచ్‌వో, రెస్ట్ రూం, లాక్అప్ రూమును పరిశీలించారు. స్టేషన్‌లో సిబ్బంది ఎంత మంది ఉన్నారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నారని, స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకుని, ప్రాపర్‌గా పెట్రోలింగ్ చేస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. సైబర్



నేరాల పట్ల ప్రజలతో పాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉమామహేశ్వర్ రావు, మెట్‌పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** శ్రీనివాస విజన్ సెంటర ఆద్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సామాజికవేత్త, కంటి వైద్యుడు తిప్పారపు శ్రీనివాస్ కోరారు. చిగురుమామిడి మండల కేంద్రంలో శ్రీనివాస విజన్ సెంటర్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి బుధ, ఆదివారాలలో ఉచిత వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు 114 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో 31 మందికి కంటిపొరలు ఉన్నట్లు గుర్తించామని, వారిని ఉచిత కంటి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఉచిత ప్రత్యేక వాహనంలో పంపిస్తామని పేర్కొ



న్నారు. ఇప్పటివరకు 2100 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. ఎలాంటి కంటి సమస్యలున్నా శ్రీనివాస విజన్ సెంటర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి పరీక్ష నిపుణులు అన్నారం సౌజన్య, కోరుకంటి సారయ్య, మంద సతీష్, సదానందం, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించేలా చూడాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవలక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఎలాంటి ప్రోటోకాల్ లేని వ్యక్తులు స్టేజిపై పాల్గొనడంపై నిరసిస్తూ కలెక్టరేట్ వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ జూన్ 30న ఆసిఫాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రభుత్వ అధికారిక ప్రారంభోత్సవములకు సంబంధించిన కార్యక్రమంలో పార్టీ జెండాలు, బ్యానరు కట్టడాన్ని దుయ్యపట్టారు. నిబంధనలు ఉల్లంగించి ఒక పార్టీ జెండాలు, బ్యానర్లు కట్టడం విడ్డూరమని, అదేవిధంగా స్టేజిపై ఎలాంటి



ప్రభుత్వ పదవి లేని పార్టీ కార్యకర్తలను కూర్చోపెట్టడం జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై విచారణ చేపట్టి ఇక ముందు భవిష్యత్తులో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్‌ను పాటిస్తూ నియమ నిబందనలను అనుసరించాలని ఎంఎల్ఏ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన చెగ్యాం ముంపు బాధితులు



**ప్రజాపక్షం/వెల్గటూర్:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామం ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు నష్ట పరిహారం అందలేదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి పరిహారం అందివ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నపున్నం, ఎంపిటిసి తిరుపతి గ్రామస్థులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/బాన్సువాడ:** బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులు కేక్ కట్ చేసి ఘనంగా డాక్టర్స్ డేని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రసాద్‌ను ఉద్యోగులు శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో కీలకమని, ప్రజలు వైద్యులను దేవుడిగా భావిస్తారని, వైద్యులను సత్కరించుకోవడం వారు చేస్తున్న సేవలకు మనం అభినందించడం అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులను ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రసాద్, డాక్టర్లు నరసింహాచారి, సుధా, శిరీష, వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3న అత్యవసర మహాజన సభ సమావేశం



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** తెలంగాణ ప్రభుత్వం, జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 3న బుధవారం అత్యవసర మహాజన సభ సమావేశం చిగురుమామిడిలోని రైతు వేదికలో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సభలో ఎజెండా అంశంగా రైతు భరోసాపై రైతుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించి సంబంధిత అధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. సొసైటీ సభ్యులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రమణారెడ్డి కోరారు.

## మొక్కలు నాటేందుకు ఎస్సారెస్పీ స్థల పరిశీలన



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు గాను ఎస్సారెస్పీ స్థలాన్ని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేశ్వర్‌రావు పరిశీలించారు. ఈ ఏడాది వన మహోత్సవం పేరిట ఇప్పలపల్లి గ్రామంలో మొక్కలు నాటేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ శారద, సెక్షన్ ఆఫీసర్ సరిత, బీట్ ఆఫీసర్ కాజా మొయినొద్దీన్, పంచాయతీ సెక్రటరీ తదితరులున్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని కోరుతూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా శాఖ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు వేస్తున్నామని చెబుతుండగా ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేసే కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి ఏం అన్యాయం చేశారో చెప్పాలన్నారు. గత మూడు నెలలుగా కార్మికులకు జీతాలు రావడం లేదని , అనేక సార్లు వైద్యాధికారులకు, ఏజిల్ సంస్థ యాజమాన్యానికి చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు. తక్షణమే పెండింగ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందుకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ ఆగస్టులోపు చేస్తామని ప్రకటించారో అదే పద్దతిలో మిగిలిన హామీలు అమలు చేయాలన్నారు. షరతులు లేకుండా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కురువెల్లి శంకర్, పార్టీ నాయకులు సూర్యకిరణ్,కళావతి, శారద, తదితరులున్నారు.




## అక్షరాలు అందరికీ అందాలనే తాపత్రయం గురువులది

**ప్రజాపక్షం /కాసిపేట్ :** అక్షరాలు అందరికి అందాలనే తాపత్రయంతో ఉపాధ్యాయులు పని చేస్తారని, అందులో ముందు వరసలో కాసిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ అయితే రవీందర్ ఉంటారని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారిని శైలజ అన్నారు. సోమవారం కాసిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అయిత రవీందర్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారిని శైలజ హాజరై రవిందర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కడుపునిండా భోజనం పెడుతూ విద్యను అందించాలనే సంకల్పంతో జిల్లాలో ఎక్కడ లేని విధంగా కేవలం కాసిపేట మండలంలోని జూనియర్ కాలేజీ లో మాత్రమే స్థానిక ఎంఎల్ఏ సహకారంతో పాటు మండలానికి చెందిన దాతలతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించారని అన్నారు. ప్రిన్సిపల్ రవీందర్ సార్ 41 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావం, క్రమశిక్షణ అందరికీ ఆదర్శ ప్రాయమని అన్నారు. కళాశాల లెక్చరర్లు, మంచిర్యాల కొమురం భీం జిల్లాలోని జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్స్, అతిథులు, కుటుంబ సభ్యులు రవీందర్ దంపతులను పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## నేటి నుండి అమల్లోకి మూడు కొత్త చట్టాలు

**ప్రజాపక్షం/జైపూర్:** సుమారుగా 150 సంవత్సరాల న్యాయవ్యవస్థలో అమలవుతున్న కొన్ని ముఖ్యమైన చట్టాలను మారుస్తూ కేంద్ర ప్రభుత్వ మూడు కొత్త చట్టాలను తీసుకురావడం జరిగిందని జైపూర్ వెంకటేశ్వర్లు అన్నారుజ సోమవారం జైపూర్ ఏసిపి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా అమల్లోకి వచ్చిన మూడు కొత్త చట్టాల వల్ల న్యాయవ్యవస్థలో విప్లవాత్మకమైన అనేక మార్పులు వస్తున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా అమలు చేయబడుతున్న భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అతినీయం అనే మూడు చట్టాలు అమలు అమలవుతున్నాయని తెలిపారు. నూతన చట్టాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని, ఈ చట్టాల వల్ల జీరో ఎఫ్ఐఆర్, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా బాధితుడు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కొత్త చట్టాల వల్ల మహిళలపై చిన్నారులపై జరిగే నేరాలలో అధిక ప్రాధాన్యత ఇచ్చారని, బాధితులకు వైద్య సదుపాయం ఉంటుందని, ప్రజలు, నాయకులు, అధికారులు కొత్త చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సాధ్యమైనంత వరకు ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సిఐ మోహన్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రసాయనాల వ్యవసాయం వద్దు.. సేంద్రీయ వ్యవసాయమే ముద్దు.

**ప్రజాపక్షం/నస్పూర్ :** భవిష్యత్తు భావితరాల కోసం మనం పూర్వీకులు అనుసరించిన వ్యవసాయ పద్ధతులను ఆచారించాలని, రసాయనాల వ్యవసాయం వద్దు.. సేంద్రీయ వ్యవసాయమే ముద్దు అని తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల గో సేవ ప్రముఖ్ ఆకుతోట రామారావు అన్నారు. సోమవారం నస్పూర్ మండలంలోని సీతారాం పల్లి గ్రామంలో గోనే శ్యాంసుందర్ రావు సూచనల మేరకు గ్రామ భారతి సహకారంతో హాజీపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సేంద్రియ మహిళ రైతులకు దేశీ కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకుతోట రామారావు మాట్లాడుతూ.. మేము మీకు అందించిన విత్తనాలను మళ్లీ మీరు విత్తనాలుగా డెవలప్ చేసి మీ గ్రామంలోని రైతులందరికీ పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ డైరెక్టర్స్ పుస్కూరి శ్రీనివాస్ రావు, బొడ్డు శంకర్, బొలిశెట్టి తిరుపతి, సోమిశెట్టి రాములు, పాల్గొన్నారు.



## వైద్యులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ప్రజాపక్షం/చొప్పదండి:** డాక్టర్స్‌డే పురస్కరించుకుని చొప్పదండి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ధర్మరాజు పవర్ హాస్పిటల్‌లో డాక్టర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం పోస్టల్ వర్కర్స్ డే సందర్భంగా పోస్ట్‌మ్యాన్‌లను స్థానిక పోస్టాఫీసులో సన్మానించారు. జిల్లా 320 జి ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షుడు మహేషుని మల్లేశం, కార్యదర్శి రాజేష్ పవార్, ప్రోగ్రాం చైర్మన్ సిరిపురం రాజు, కొల్లూరి జితేందర్, తాటికొండ శ్రీనివాస్, డిస్టిక్ కో ఆర్డినేటర్స్ కొల్లూరి ఆనందం, వల్లాల కృష్ణ హరి, సభ్యులు దూస రాము, పెద్ది లక్ష్మికాంతం, నలుమాచు సుధాకర్, వల్లాల జగన్, తాటిపల్లి శివకుమార్ పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనీ వినతి

**ప్రజాపక్షం/రామగిరి :** ఈ నెల ప్రారంభం నుండి అమల్లోకి రాబోతున్న నూతన చట్టాలపై కమాన్‌పూర్ మండలంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతూ తహసీల్దార్ఆరిపోద్దీన్ ఎస్పైచంద్రశేఖర్ కుసోమవారం బీ.ఆర్.ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఐ. పి. సి స్థానంలో కొత్తగా వచ్చినటువంటి భారత న్యాయ సంహిత, నాగరిక్ సురక్ష, సాక్ష్య ఆదినయమ్ వంటి చట్టాలు అమలవుతున్నాయని వీటిపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు మండలంలోని గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఇట్టి సంబందించిన విషయాల పై రెవెన్యూ శాఖ, సెర్ప్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో బీ. ఆర్. ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏ.ఎం.సి మాజీ డైరెక్టర్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు నీలం శ్రీనివాస్, సాగర్ల పవన్, శ్రీనివాస్ లు ఉన్నారు.

## ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వినోద్ రెడ్డి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** రాజన్న ఆలయ ఈఓ గా బదిలీపై వచ్చిన కే వినోద్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ రాజన్న దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులచే వేదోక్త ఆశీర్వచనం పొందిన తర్వాత ఈఓ కార్యాలయంలో ఇంచార్జి ఈఓగా బాధ్యతలు చేపట్టినారు. వారి వెంట ఈ ఈ రాజేష్, డిఈలు రఘునందన్, ఏఈఓ లు హరికిషన్, ప్రతాప నవీన్, బ్రాహ్మణ శ్రీనివాస్ ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, నటరాజ్, నాగుల మహేష్, ప్రోటాకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఈవో సిసి ఎడ్ల శివ సాయి, ఆలయ అధికారులు ఉన్నారు.

## పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలి

**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయలను కేటాయించాలని అడవి శ్రీరాంపూర్ అమ్మ ఆదర్శ చైర్ పర్సన్ చిగురు స్రవంతి పెద్దపల్లి కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, భౌతిక శాస్త్రం సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు లేరని అన్నారు. ఈ ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే కేటాయించాలని అమ్మ ఆదర్శ చైర్పర్సన్ స్రవంతి అన్నారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు కారణంగా విద్యార్థులు వేరే పాఠశాలలకు వెళ్లడం జరుగుతుందని తమ గ్రామంలో విద్యార్థులు చదువుకోవాలంటే పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ని వినతి పత్రం అందించి కోరడం జరిగిందని చిగురు స్రవంతి తెలిపారు.

## వైద్యోనారాయణహరి..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** నేటి సమాజంలో డాక్టర్ల ఆవశ్యకత ఎంతోఉందని కోవిడ్19 తో భాగతెలిసి వచ్చిందని వైద్యులు ప్రత్యక్షదేవుళ్ళుగా కొలుస్తామని రాష్ట్రమానవహక్కుల పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు శ్రీరామోజి దేవరాజు,సిరిసిల్లా జిల్లా ఉపాధ్యక్షులు కొండ్లెపు జగదీశ్వర్ తెలిపారు.సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా మండలంలోని రాచర్ల గొల్లపల్లిలోని దంతవైద్యశాలలో డాక్టర్ నీలిమను కలిశారు.ఆమె చేస్తున్న ఉత్తమమైన వైద్యసేవలు అందిస్తున్నందుకు భగవత్గీతను ప్రధానం చేశారు.జబ్బులేకుండా జీవితం గడపపాలంటే ఆరోగ్యకరంగా ఉండాలని డాక్టర్ నీలిమ,డాక్టర్ బాలకృష్ణ సూచించారు.దంత వైద్యసిబ్బంది శాతవాహన ప్రతినిధి బీపేట మనోజ్‌కుమార్ వెంట ఉన్నారు.

## వంతెన నిర్మించాలి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ పట్టణంలోని దస్నాపూర్ నుంచి స్మశాన వాటికకు వెళ్లేందుకు మంతెనను నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. తమ కాలనీలో ఎవరైనా మృత్యువాత పడితే స్మశాన వాటికకు తీసుకెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వర్షా కాలంలో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ కాలనీ నుంచి స్మశాన వాటికకు వెళ్లేందుకు ఆరు నెలల క్రితం వంతెన నిర్మించడానికి నిధులు మంజూరు అయ్యాయని, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. కానీ అధికారులు, గుత్తి దారుల నిర్లక్ష్యంతో పనులు పూర్తి కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కాలనీలో ఎవరైనా మృతి చెందితే శవాన్ని తీసుకెళ్లడానికి కూడా వీలుకాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి తమ కాలనీ నుంచి స్మశాన వాటికకు వెళ్లేందుకు మంతెన నిర్మాణంలో త్వరగా చేపట్టాలని ప్రజలు కోరారు.

## కరెంటు షాక్‌తో కూలీ దుర్మరణం



**ప్రజాపక్షం/నస్పూర్ :** నస్పూర్ మున్సిపల్ పరిధి పటేల్ కాలనీలోని ఒక బ్రిక్స్ కంపెనీలో కూలీగా పని చేస్తున్న నెరిపల్లి సంతోష్ (37) సోమవారం కరెంట్ షాక్ కు గురై దుర్మరణ పాలయ్యాడు. ఇంటి ముందు ఉన్న విద్యుత్తు లైటు ఆఫ్ చేసే క్రమంలో వైర్లు చేతికి తగిలి షాక్ కు గురై చనిపోయాడు. మృతుడి స్వగ్రామం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం మత్తిడి గ్రామానికి చెందినవాడు, గత కొంతకాలంగా ఇక్కడ బ్రిక్స్ కంపెనీలో పని చేస్తూ పక్కనే ఉన్న షెడ్డులో నివాసం జీవనం కొనసాగిస్తున్నాడు. భార్యతో గొడవ కారణంగా ఆమె రెండేళ్లుగా తల్లిగారి ఇంట్లోనే ఉంటుండగా, ఇద్దరు కుమారులు సంతోష్ తల్లిదండ్రుల వద్ద ఉంటున్నారు. మృతుని అన్న సదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుపుతున్నట్లు నస్పూర్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## రైతు భరోసా అమలుపై ప్రజాభిప్రాయ సేకరణ



**ప్రజాపక్షం/ముత్తారం :** రైతు భరోసా ను రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం వర్తింపజేస్తుంది అని జిల్లా ఇంచార్జి డీసీవో రామానుజా చార్యులు అన్నారు. సోమవారం మండలం కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ యాదగిరి రావు ఆధ్వర్యంలో రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఐదు ఎకరాల రైతులకు మాత్రమే రైతు భరోసాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గుట్టలు, రోడ్లకు సాగులో లేని భూములకు సైతం రైతు బంధు ఇచ్చారని అన్నారుప్రభుత్వం సన్నరకాలకు బోనస్ ఇవ్వాలని కోరారు. ఈ. కార్యక్రమం లో ఏవో చిందం శ్రీకాంత్, సీఈవో ప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ల తో పాటు రైతులు పాల్గొన్నారు.